క్లుప్తంగా

విరాళం



భక్తులకు శేషవస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజరకు చెందిన దాసరి రాజ, జానకి దంపతులు రూ.5,116 విరాళాలు అందజేసినట్లు ఆలయఈఓ.ఎస్.రజనీకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాలను అందజేసినట్లు పేర్కొన్నారు.

గాంధీ లేబర్ ఫౌండేషన్‌లో శిక్షణ



మహంతిని సన్మానిస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థలోని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు ఒడిశాలోని గాంధీ లేబర్ ఫౌండేషన్ సెంటర్‌లో శిక్షణ పూర్తిచేసుకున్నారు. వారం రోజులు నిర్వహించిన ఈ శిక్షణ సోమవారం ముగిసింది. ఈ శిక్షణలో సంస్థలో అసోసియేషన్ బాధ్యులు చేపట్టాల్సిన విధులు, పారిశ్రామిక సంబంధాలు పెంపొందేలా తీసుకోవాల్సిన చర్యలు, ఉత్పత్తి, రక్షణ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యాన శిక్షణ కేంద్రాన్ని స్థాపించిన కాంతి మెహతా కాంస్య విగ్రహానికి నివాళులర్పించడంతో పాటు ఆర్.మహంతిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కనుకుల తిరుపతి, ఇరుగురాళ్ల శ్రీనివాస్, బందెల విజేందర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

జీఓ 3 అమలు చేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రభుత్వ ఉపాధ్యాయులను బదిలీలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ మంత్రి ప్రకటించారని, జిల్లాలో ఏజెన్సీ గిరిజన ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా జీఓ 3 అమలు చేయాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని టీఎస్ ఎస్టీయూ నాయకులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

సింగరేణి(కొత్తగూడెం): ఆటల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన ప్రోత్సాహం అందించక మరుగున పడిపోతున్నారని, క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని గమనించి వారికి సరైన విధంగా నిధులు కేటాయిస్తే వారి భవిష్యత్‌కు మంచి పునాది ఏర్పడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి బంగారు చెలక పంచాయతీ లక్ష్మీపురంలో సీపీఐ ఆధ్వర్యంలో అమరవీరుల జ్ఞాపకార్థం మూడు రోజులుగా వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్‌పాషా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అమరవీరుల జ్ఞాపకార్థం క్రీడలు నిర్వహించటం అభినందనీయమన్నారు. గిరిజన ప్రాంతాల్లో అనేక మంది మట్టిలో మాణిక్యాలుగా ఉన్నారని వారి ప్రతిభను వెలికితీసి ప్రభుత్వం ప్రోత్సహించాలని, క్రీడలకు సరైన ఆదరణ కరువైందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీపురం, బొజ్జలగూడెం సర్పంచ్ వసంతరావు, బక్కయ్య, జీవన్, బుచ్చయ్య, చింతకుంట సర్పంచ్ రాజబాబు, ఎంపీటీసీ లలిత జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పూర్ణ, కంటెం శ్రీనివాస్‌రావు, కంటెం సత్యనారాయణ, దార శ్రీనివాస్‌రావు, పారిపర్తి రాజు, పర్సా రామస్వామి, జోగ రామయ్య పాల్గొన్నారు.

గోమాతకు పూజలు

పాల్వంచ: పట్టణంలోని పాత పాల్వంచలోని ఆత్మలింగేశ్వరాలయంలో సోమవారం కనుమ పండుగ పురస్కరించుకుని మహిలలు గోమాతకు పూజలు నిర్వహించారు. పూజారి జితేందర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు, సద్గురు ఫౌండేషన్ నిర్వాహకులు వీరభద్రం, కోటయ్య, నాగార్జున, వెంకన్న, పిచ్చేశ్వరరావు, సాదత్ అలీ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురం

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఆది, సోమవారాల్లో ప్రజలు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామున వాకిళ్లను శుభ్రం చేసి, కళ్లాపు చల్లి గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. బంధువులు, కొత్త అల్లుళ్ల రాకతో ఇళ్లు కళకళలాడాయి. యువకులు పతంగులు ఎగురవేసి సందడి చేశారు. పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో ఆటపోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సింగరేణి(కొత్తగూడెం): పతంగి ఎగుర వేస్తున్న కూనంనేని సాంబశివరావు



పాల్వంచరూరల్: ముగ్గుల పోటీలో విజేతకు బహుమతి అందజేస్తున్న దృశ్యం



కొత్తగూడెంటౌన్: పంజాబ్‌గడ్డలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



టేకులపల్లి: గోలియాతండాలో.. ముగ్గులకు రంగులు అద్దుతున్న మహిళలు



ఇల్లెందు: గాలిపటం ఎగుర వేస్తున్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



ఇల్లెందురూరల్: కొమరారంలో కబడ్డీ ఫైనల్ మ్యాచ్





టేకులపల్లిలో ముగ్గు వేస్తున్న మహిళ, కొత్తగూడెంటౌన్: గాలిపటాలతో యువకుల సంబురాలు



జూలూరుపాడులో ముగ్గులు వేస్తున్న యువతులు

బీఆర్ఎస్ సభ చరిత్రలో నిలవాలి



పాల్వంచ: సమావేశానికి హాజరైన కార్యకర్తలు

పాల్వంచ: ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత పాల్వంచలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనమా ఇంటి వద్ద ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలకు డప్పు వాయిద్యాలు వందలాది మంది కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

టేకులపల్లి: ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చింతలంక, కొప్పురాయి, కిష్టారం, బోడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి బహిరంగసభ విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. కేసీఆర్‌తో పాటు మొత్తం నలుగురు సీఎంలు, ఇద్దరు మాజీ సీఎంలు హాజరుకానున్న, దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మకమైన సభ అన్నారు. మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్, ఎంపీపీ భూక్యా రాధ, సర్పంచ్ లక్ష్మీనారాయణ, వీసం నీలమయ్య, కంభంపాటి చంద్రశేఖర్, చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు విద్యాసంస్థల అధినేత జేవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో సుమారు 3000 మందితో సభకు హాజరవుతున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

త్వరలో మినీ స్టేడియం నిర్మాణం



కప్ అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి: వచ్చే సంక్రాంతి నాటికి టేకులపల్లిలో మినీ స్టేడియం నిర్మాణం జరుగుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ అన్నారు. ఈనెల 5న ప్రారంభమైన టీపీఎల్ హరిప్రియ కప్ సీజన్2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జాటోత్ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. మొత్తం 40 జట్లు తలపడగా ఫైనల్‌లో నువ్వా నేనా అన్నట్లు తలపడిన కోయగూడెం జట్టుపై వెంకట్యాతండా జట్టు విజయం సాధించింది. మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ రూ.30వేలు నగదు షీల్డ్, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడలు, ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనలో వెనకాడేది లేదని ఎన్ని రూ.కోట్లు ఖర్చయినా నిధులు సాధిస్తానన్నారు. నిర్వాహకులు జాటోతు నరేష్ నాయక్, ప్రవీణ్, సందీప్, వినోద్, హేమంత్, అనిల్ ఆర్మీ, రాజేష్, కల్యాణ్, గణేష్, శశి, బీఎస్ఎన్ఎల్ డీఈ సత్రు, ఎస్ఐ బి.శ్రీనివాస్, ఎంపీటీసీ బి.బాలకృష్ణ, వైస్ఎంపీపీ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యాం, రైనా, బీఆర్ఎస్ నాయకులు బి.రామ, బి.కిషన్, ఎం.బాలు, లక్‌పతి, బి.రమేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పాల్వంచ: పాల్వంచ మున్సిపాలిటీకి తక్షణం ఎన్నికలు నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికలు లేక అభివృద్ధి కుంటుబడిపోయిందని పలు పార్టీలు, ప్రజా సంఘాల నేతలు అన్నారు. సోమవారం పలువురు నాయకులు అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మాట్లాడుతూ.. 23 సంవత్సరాలుగా ఎన్నికలు లేక పోవడానికి కారణమేంటో పాలకులు ప్రజలకు తెలియజెప్పాలన్నారు. కోర్టుల్లో ఎక్కడా కేసులు పెండింగ్‌లో లేవని, అయినా ఎన్నికలు నిర్వహించక పోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్యక్రమంలో యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాత్రు ప్రవీణ్, క్లీన్ అండ్ గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షుడు భట్టు కృష్ణ, ఆదివాసీ గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాడిశ భిక్షం, సెక్రటరీ సోయం కృష్ణకుమార్, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మసూద్, నరేష్, శివరాం కృష్ణ, ఎస్.సత్యనారాయణ, దేవరకొండ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల 'రూటే.. సెపరేటు'

కొత్తగూడెంఅర్బన్: 18న బీఆర్ఎస్ బహిరంగ సభ ఖమ్మంలో జరుగనున్న నేపథ్యంలో కొత్తగూడెంలో జరిగిన సన్నాహక సమావేశం సందర్భంగా విబేధాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో జరిగిన సన్నాహక సమావేశానికి కొత్తగూడెం మున్సిపాలిటీ అధికార పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. 12 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్ ఇంట్లో సమావేశమయ్యారు. వీరు సెపరేట్‌గా వాహనాలను ఏర్పాటు చేసుకొని బహిరంగ సభకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. మొదటి నుంచి కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ తీరును విబేధిస్తున్న వీరు.. ఎమ్మెల్యేను కూడా విబేధించి విడిగా సమావేశం నిర్వహించుకోవడం కొత్తగూడెంలో చర్చనీయాంశమైంది. ఈ 12 మంది కౌన్సిలర్లు ఇటీవల జరిగిన నూతన కలెక్టరేట్ భవనం, జిల్లా బీఆర్ఎస్ పార్టీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం, బహిరంగ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశాలకు సైతం దూరంగా ఉండడం కొత్తగూడెంలో హాట్‌టాఫిక్‌గా మారింది.

సామాజిక అవగాహన పెంచుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: ప్రస్తుతం భారతదేశంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం రైటర్‌బస్తీలోని ప్రకృతి ఆశ్రమంలో 'ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన'అనే అంశంపై బామ్ సెఫ్, బహుజన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు పాల్గొని మాట్లాడారు. ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ మాటున దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడూ రాజ్యాంగంపైన, భారతదేశ సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో బహుజన విజ్ఞాన వేదిక ఫౌండర్ ఎస్.వెంకటేశ్వర్లు, బామ్ సెఫ్ జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, నాగా సీతారాములు, సభ్యులు జి.శ్రీకాంత్, ఎం.రామనాథం, నబీసా, న్యాయవాది మారపాక రమేష్, కె.హరిప్రసాద్, గాయకులు ఎం.వెంకటముత్యం, వెంకట్, ఏసుపాదం, కోటేశ్వరరావు, దయాసాగర్, సుగుణారావు, సర్వయ్య, పరశురాములు, అనిల్ కుమార్, నజీర్ అహ్మద్, పాషా పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణ అభినందనీయం



బహుమతి అందజేస్తున్న సాబీర్‌పాషా

సూపర్‌బజార్(కొత్తగూడెం): అమరవీరుల జ్ఞాపకార్థం క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి బంగారుచెలక పంచాయతీ లక్ష్మీపురంలో మూడురోజులుగా నిర్వహించిన వాలీబాల్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు సాబీర్‌పాషా చేతుల మీదుగా బహుమలు అందజేశారు.

కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, పూర్ణ, కంటెం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ స్థలాన్ని మార్చండి



రజాక్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని ధన్‌బాద్‌లో 60–70 సంవత్సరాల క్రితం నిర్మించిన క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థలంలో కొత్త క్వార్టర్లను నిర్మించడానికి ఏరియా యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్మాణాలను నిలిపివేయాలని స్థానికులు సోమవారం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ వినతిపత్రం అందజేసి, ఈ సమాచారం ఏరియా జీఎంకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియా పరిధిలోని ధన్‌బాద్‌లో ఉన్న కంపెనీ క్వార్టర్లు, ప్రైవేట్ ఇళ్లను తొలగించి కొత్తక్వార్టర్లు నిర్మించాలని యాజమాన్యం ఇటీవల కాలనీని విజిట్ చేశారు. ఈ విషయం తెలసిన స్థానికులు సింగరేణిలో పనిచేసుకుంటూ తాము ఏళ్ల తరబడి కంపెనీ క్వార్టర్లలో ఉంటూ, మరికొంత మంది ఈప్రాంతంలో సొంతంగా ఇళ్లు కట్టుకొని ఉంటున్నామని, ఈ ప్రాంతంలో కంపెనీ పాత క్వార్టర్ల స్థానంలో క్వార్టర్లు నిర్మిస్తున్నారు కానీ, మా పరిస్థితి ఎంటని.. మా ఇళ్లు కూల్చివేస్తే నష్టపోతామని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. స్పందించిన రజాక్ సమస్యను ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గోపు కుమారస్వామి, నిమ్మలరాజు, చిలుక రాజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బీఎస్పీ జెండా ఎగురవేస్తాం



జూలూరుపాడు: బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు

జూలూరుపాడు: వచ్చే ఎన్నికల్లో వైరా నియోజకవర్గంపై బీఎస్పీ జెండా ఎగురేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు బానోత్ రాంబాబునాయక్ అన్నారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేశారు. అనంతరం వెంకటేశ్వరరావు, రాంబాబు సమక్షాన వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఎస్పీలో చేరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి, నాయకులు మంతెన ప్రవీణ్, దేవరకొండ నిర్మల, కొంగల లలిత, కంచపోగు నరసింహారావు, యంగల నరేష్, నల్లగట్ల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మాయావతి 67వ జన్మ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, కోలా మల్లిక, నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి ఉర్సు వేడుకలు

టేకులపల్లి: కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న బేతంపూడిలోని హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బీహారీ బాబా ఉర్సు వేడుకలు ఈ నెల 18 నుంచి ప్రారంభం అవుతాయని దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే పాషా, ఎస్కే ఫరీద్ సోమవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన సంవత్సరం డైరీ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఆయిల్‌పామ్ డైరీ, ఉద్యాన క్యాలెండర్లను నూతన కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, డీపీఓ రమాకాంత్, సంఘం నాయకులు కిరణ్, అనంత్, వంశీకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి కొర్స అభిమన్యుడు, జిల్లా ఉద్యాన శాఖాధికారి జినుగు మరియన్న, డీపీఆర్ఓ శీలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాత పరీక్షకు ఉచిత శిక్షణ



మాట్లాడుతున్న జీఎం షాలేమురాజు

ఇల్లెందు: పోలీసు ఉద్యోగ అభ్యర్థుల రాత పరీక్షలకు సింగరేణి ఉచిత శిక్షణ ఇస్తోంది. ఈ మేరకు సోమవారం ఇల్లెందులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం ఎం.షాలేమురాజు తెలిపిన వివరాలు... రెండు నెలలుగా సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలో పోలీసు ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు దేహదారుఢ్య శిక్షణ పొంది రాత పరీక్షకు సిద్ధమైన వారికి సింగరేణి ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 83 మంది అర్హత సాధించగా వారందరికీ రాత పరీక్షకు అవకాశం ఉందన్నారు. ఈ నెల 21లోపు జీఎం కార్యాలయంలో తమ ధరఖాస్తులను అందజేయాలని కోరారు.

ఓసీలో భద్రతపై అవగాహన

ఇల్లెందు: సింగరేణిలో భద్రతపై ఈ నెల 16 – 31 వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం జేకే ఓసీలో పని స్థలాల్లో వ్యక్తిగత భద్రత, బాధ్యత అనే అంశం మీద ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు వివరించారు. విధులలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరికరాలైన టోపీ, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, ఏకాగ్రతతతో పని చేయాలని రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడు, రక్షణే చివరి వరకు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. గని మేనేజర్ పూర్ణచందర్‌రావు, ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, పిట్ కార్యదర్శి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే సింగరేణి మనుగడ సాధ్యం



మాట్లాడుతున్న వెంకట్రావు

ఇల్లెందు/సింగరేణి(కొత్తగూడెం): సీఎం కేసీఆర్ తోనే సింగరేణి మనుగడ సాధ్యమవుతుందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు అన్నారు. ఇల్లెందులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చొరవతోనే సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్వ్యాలిడేషన్, ఇంక్రిమెంట్లు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, కార్మికుడు చనిపోతే పరిహారం, సర్ఫేజ్‌లో ఉద్యోగం తదితర సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇదేసమయంలో కేంద్రప్రభుత్వం మాత్రం సింగరేణి ప్రైవేటీకరణ మొదలు పెట్టిందని ఆరోపించారు. కాగా, ఖమ్మంలో ఈనెల 18న జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేలా బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ తరపున సింగరేణి కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, బోలా కుమార్‌సింగ్, ఈసాల రాంబాబు, గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కొత్తగూడెంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ సభకు శ్రేణులు తరలివచ్చి వియవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు కాపు కృష్ణ, సోమిరెడ్డి, మోహన్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, ఎం.డీ.సత్తార్‌పాషా, గౌస్, శనిగరపు కుమార్, బోరింగ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడా పోటీల్లో సందడి



లక్ష్మీపురంలో తాడుగుంజుడు ఆటను ప్రారంభిస్తున్న చీమల వెంకటేశ్వర్లు

టేకులపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో శుక్ర, శని, ఆదివారాల్లో గ్రామీణ క్రీడా పోటీలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కొప్పురాయిలో... గ్రామస్తుల ఆధ్వర్యంలో ముగ్గులు, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ క్రీడా పోటీలను ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ సందర్శించారు. క్రీడాకారులను అభినందించారు. సర్పంచ్ చింత మంగమ్మ, ఈసాల రవీందర్, బి.శివ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురంలో.. కబడ్డీ, తాడులాగుడు పోటీలు ఎంతో హుషాలుగా జరిగాయి. ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నేత చీమల వెంకటేశ్వర్లు హాజరై ఐదు వేలు వితరణగా అందజేశారు. మండల అధ్యక్షుడు భూక్య దేవా, పూజారి వెంకట్, మాజీ ఎంపీటీసీ జార సమ్మక్క, పూనెం బొర్రయ్య, మాజీ సర్పంచ్ కుంజా రాఘవులు, గొగ్గెల కల్యాణ్ పాల్గొన్నారు. కొత్తతండా(జి)... పంచాయతీలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ కేశి, ఉప సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు పూల్‌సింగ్, శంకర్, రవి కుమార్, హరిలాల్ పాల్గొన్నారు. మద్రాస్‌తండాలో.. ముగ్గులు, కబడ్డీ పోటీలు ఉత్సాహంగా , కోలాహలంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బంజారా సినీ హీరో శివ నాయక్ హాజరయ్యారు. సర్పంచ్ మాళోతు రాజేందర్‌నాయక్ విజేతలకు బహుమతులు అందజేశారు. అంజనేయపాలెంలో... తాడులాగుడు, ముగ్గుల పోటీలను ఇఫ్టూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కుంటల్ల సర్పంచ్ మోకాళ్ల రమాదేవి, ఎంపీటీసీ ఊకె రామకృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు.